సెన్సేషన్ కథ

# నా స్వామి

పొట్టిముత్యాల వనజ

మత్తుగా మూల్గింది... అప్పటికే...

నిలువెత్తు నగ్నత్వాన్ని... ఎదురుగానున్న డ్రెస్సింగ్ టేబిల్... యిముడ్చుకోలేకపోతోంది.

ఆమె వొంపుసొంపులన్నీ మగాడ్ని రెచ్చగొడ్తున్నాయి.

ఆమె అలా... అలా...నడుచుకుంటూ ఫోమ్‌బెడ్‌పై పడుకుంది అలవోకగా!

పిల్లో క్రింద నుండ అతి భద్రంగా తన వేతుల్లోకి తీసుకుంది —

కండలు తిరిగిన ఓ భయంకర బలాఢ్యుడి చిత్రపటమది.

అతడి శరీరంలోని నరాలన్నీ ట్యూబుల్లా ముందుకి పొంగుకువచ్చి నందువల్ల — ప్రతి అంగాంగమూ స్పష్టంగా కొట్టొచ్చినట్లు కన్పడుతోంది.

పరవశంతో అలా చూస్తూన్న — ఆమె అతడి ఫోటోని మరింత దగ్గరగా లాక్కుని తన యెదలోకి హత్తుకుంది.

ఆ తర్వాత... మెల్లమెల్లగా తడిబారిన పెదవులతో — అతడి అణువణువనీ వదలకుండా ముద్దులతో ముంచెత్తసాగింది.

బెడ్రూమ్‌లోని ఆ దృశ్యాన్ని చూడకూడదనుకుని — గట్టిగా కళ్ళు మూసుకున్నా కూడా — గౌతమ్ కన్నెప్పలు అందుకు సహకరించడం లేదు.

అతని కిదేమీ క్రొత్తగాదు. స్వప్న మెళ్ళో తాళికట్టిన ఆ రోజే... శోభనం గదిలో... ఆర్తిగా అతడామెను అందుకోగానే...

"ఛీ!" అంటూ... వొంటిపై ఓ బొద్దింక పాకినట్లు విదిలించి కొట్టింది.

ద్రమాన్పడి పోయిన గౌతమ్... తేరుకోకముందే... మగాడంటే ఇలా వుండాలి ? అంటూ... అక్కడే దాచుకున్న ఆ చిత్రపటాన్ని చూపించి — అతడి సున్నితమైన హృదయంపై మరచిపోలేని దెబ్బ కొట్టింది.

ఆమెలో మార్పు వస్తుందని — కొన్నాళ్ళు వేచి చూస్తూ — ప్రయత్నించాడు కూడా... ఎన్నోసార్లు ప్రసన్నం చేసుకోవాలని!

ఫలితం శూన్యం.

నిద్రపోతున్నప్పుడు — భార్య ప్రక్కన జేరి ఆమెని ఆక్రమించుకోవాలని చూసినా... ఛివ్వున లేచి ఛీదరించుకునేది — ఏదో పూరిక పుల్ల మీద పడినట్లుందని.

ఆ రోజు నుండి... అతడి బెడ్ ... సోఫానే!

గౌతమ్‌ని పిచ్చాడ్ని చేసేలా తన నగ్నత్వాన్ని ప్రదర్శించడం... ఆపై... అతడ్ని పరిహసించేలా ... ఆమెకి నిద్రొచ్చేంత వరకూ — ఆ చిత్రపటాన్ని ముద్దులతో ముంచెత్తడం పరిపాటైపోయింది.

తన 'హెల్త్' ఇదీ అని ఎవరికి చెప్పాలనుకున్నా... తన కేసే అనుమానాస్పదంగా, పాయింట్ ఫైవ్‌లా చూస్తారని తెలిసే... తన్లో తనే కృంగిపోసాగాడు.

కినుకగా చూశాడు... ఆ చిత్రపటం కేసి.

ఆటోమేటిగ్గా... కళ్ళను క్రిందకి దించి — చూసుకున్నాడు... పీలగా, సున్నంలా తెల్లగా వున్న తనకేసి!

'బలిష్ఠులే తప్ప — సన్నగా వున్న వాళ్ళు మగాళ్ళు కారా! అనుకున్నాడు...' విరక్తిగా పెదవి విరుస్తూ.

తనకు ఆస్తి వుంది... అంతస్థు వుంది కానీ, లేనిదల్లా ఉబికిన కండలు మాత్రమే!

అదే — తన జీవితాన్ని నిస్సారంగా మిగులుస్తుందని మాత్రం... అతడు పొరపాటునైనా వూహించి వుంటే — అసలు పెళ్ళే చేసుకుని వుండేవాడు కాడేమో!

చప్పున... మిలట్రీలో వున్న తన స్నేహితుడు శశాంక్ మెదిలాడు.

అతని భార్యా వుంది... పూరిక పుల్లలా అయినా అతడిలో అసంతృప్తి ఏ కోశానా లేదు. హాపీగా వుంది వాళ్ళ కాపురం... తన పెళ్ళికి పిలవడానికని వెళ్ళి — రెండ్రోజులు అక్కడే వుండొచ్చాడు కూడా.

ఇంతెందుకూ! ఎదురింటి గుర్నాథం గాలితో తేలిపోతున్నట్లుగా సన్నగా... బట్టలారేసుకునే దండెంలా వుంటాడు. అతని భార్య బలంగా లావుగా వుంటుంది. అంతమాత్రాన ఏమైందని? వాళ్ళు ఆనందంగా సంసారం చేసుకుంటున్నారే — పిల్లా పాపలతో.

స్వప్నకేమైంది... తననెందుకిలా అపహాస్యం చేస్తోంది... తనలో తనే ద్రిగ్గుళ్ళి పోసాగాడు — అనుక్షణం.

రోజులు భారంగా గడుస్తున్నాయి.

ఓ రోజు... శశాంక్ తన యింటికి వచ్చాడు. ఏదో అర్జంటు పని వుందనీ — రెండ్రోజుల్లో వెళ్ళిపోవాలనీ... అందుకే ఫ్యామిలీని తీసుకురాలేదనీ అన్నాడు.

దృష్టి సారించింది... అతగాడి వైపు!

నఖశిఖ పర్యంతం... కాంక్ష నిండిన నయనాలతో రెప్పార్పడం కూడా మరచిపోయి చూడసాగింది స్వప్న!

జర్నీ చేసినందువల్లేమో! హాయిగా నిద్రపోతున్న శశాంక్ బెడ్రూమ్ దగ్గరే — స్వప్న తచ్చాడుతుండటం... ఆఫీస్ కెళ్తున్న గౌతమ్ గమనించకపోలేదు.

కనీసం మధ్యాహ్నం వరకైనా ఆఫీస్‌లో కూర్చోలేకపోయాడు.

వెంటనే లీవ్ పెట్టి యింటిదారి పట్టాడు.

గేటు తీస్కునిలోనికి వస్తున్న గౌతమ్‌కి 'హెల్ప్... హెల్ప్' అంటూన్న ఆర్తనాదం విన్పించింది.

తత్తరపాటుతో కిటికీలోకి తొంగి చూశాడు.



''ప్లీజ్! నన్నేమీ చెయ్యొద్దు! ఎర్రగా కందిపోయిన శరీరంతో — చేతులు జోడించి ఏడుస్తోంది... అర్ధనగ్నంగా వున్న స్వప్న!

అయితే శశాంక తన బలాన్ని బహిర్గతం చేస్తూ — పశువులా ఆమెని క్రింద పడేస్తూ — అందిన చోటల్లా రక్కేస్తున్నాడు.

ఆమె వొత్తయిన జుట్టును వొడిసి పట్టుకుని విల్లులా వెనక్కి వంచాడు — ఆమె అధరాల్ని జుర్రుకునేందుకై — ఫట్! మంది... ఆమె కోమలమైన నాజూకు మెడ!

ముద్దులో మధురిమ వుంటుందనుకుందే — గానీ — ఇంత రాక్షసంగా వుంటుందని మాత్రం వూహించని ఆమె — గింజుకోసాగింది... అతడి బాహు బంధనం నుండి.

గౌతమ్ ఇక నిగ్రహించుకోలేకపోయాడు — భళ్ళున తలుపు తెరచుకుని — ఎనుబోతులా వున్న శశాంక్‌పై కలబడ్డాడు.

చూస్తోందామె — వింతగా — తన భర్తకేసి!

''లుక్ మైడియర్ ఫ్రెండ్! తప్పునాది కాదు. నా చుట్టూ బొంగరంలా తిరుగుతూ నన్ను రెచ్చగొట్టి — నా మీద పడిన నీ పెళ్ళాంది.

ఇలాంటి ఆడదాన్ని ఏం చేస్తారో తెలుసా!?

వొంట్లో కొవ్వు కరిగేంతవరకూ వాతలు పెడతారు.

లేదా! వూరి మీదకి వదిలి — ఆ మగాడు మరో పెళ్ళి చేసుకుంటాడు — గుడ్‌బై!'' అంటూ ఆయాస పడ్తూ బ్యాగ్ అందుకుని వెళ్ళిపోతున్న శశాంక్ కేసే చూస్తున్న గౌతమ్ కాళ్ళపై — స్వప్న కుప్పకూలిపోవడంతో — ఆమెకేసి తిరిగాడు.

''నన్ను క్షమించరూ! సిన్మాల పైత్యంతో ఏదేదో పిచ్చి పిచ్చిగా వూహించుకుని సైకిక్‌లా మారి — ప్రేమ, అనురాగం లేనిదేదైనా — రాష్ అండ్ ట్రాష్‌లా వుంటుందనీ... పరాయి మగాడి పొందులో... ఇంత శాడిజం వుంటుందని...'' అంటూ ఎగసి పడ్తున్న వెక్కిళ్ళతో ప్రాధేయపడ్తున్న స్వప్నని పొదివి పట్టుకుని — అతడి గుండెలకి హత్తుకున్నాడు.

— ఇదంతా భర్త — ఆ మిత్రుటి ఫ్రెండ్‌తో కలిసి చేసిన 'కిరికిరి' అని తెలీని స్వప్న ఆర్తిగా అతని — గుండెల్ని అల్లుకుపోయిందలాగే — భర్త స్పర్శలో హాయిని అనుభవిస్తూ!...

*